ప్రజల మాట ప్రగతి బాట

# మల్కాజిగిరి నియోజకవర్గం

## నాడు ఎట్లుండే తెలంగాణ..నేడు ఎట్లైంది

### వాట్సాప్‌లో హ్యాష్‌ట్యాగ్ పెట్టుకోండి

### బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి



నేరేడ్‌మెట్, నవంబర్ 20: గత పదేండ్లలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు సోషల్ మీడియా వేదికగా 'నాడు ఎట్లుండే తెలంగాణ..నేడు ఎట్లయింది' హ్యాష్‌ట్యాగ్ ద్వారా ఈ రోజు నుంచి ప్రతి ఒక్కరం వాట్సాప్‌గ్రూపుల్లో ట్రెండ్ చేద్దామని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, స్వరాష్ట్రంలో 60ఏండ్లలో కానీ అభివృద్ధి కేవలం తొమ్మిదేండ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సారథ్యమంలో జరిగిందని అన్నారు. ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రజలకు హామీ ఇచ్చారంటే నెరవేర్చేవరకు శ్రమిస్తారన్నారు. హైదరాబాద్ నగరం ప్రపంచ పఠంలో ప్రత్యేక గుర్తింపు పొందాలనే సంకల్పంతో బీఆర్ఎస్ ప్రభు త్వం నిర్విరామంగా కృషి చేస్తుందన్నారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ ప్రభు త్వం వచ్చిన తరువాతనే మహానగరంలా మారిపోయిందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ మూడోసారి ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్‌కు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్‌ను చూద్దామని కోరారు.

## అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి



గౌతంనగర్‌లో కారుగుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి సతీమణి మర్రి మమతారెడ్డి

నేరేడ్‌మెట్, నవంబర్ 20: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేశారని మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి సతీమణి మర్రి మమతా రెడ్డి అన్నారు. సోమవారం గౌతంనగర్ డివిజన్, మిర్జాలగూడలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్‌తో కలిసి ఆమె.. ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కారుగుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి జితేందర్‌రెడ్డి, మేకల రాముయాదవ్, నరసింహయాదవ్, భిక్షపతి, మల్లేశ్ ముదిరాజ్, మల్లేశ్‌యాదవ్, బైరు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పాలన..



బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని మ్యానిఫెస్టోలను పంచుతూ ప్రచారం చేస్తున్న బోనగిరి సురేశ్‌యాదవ్, తదితరులు

నేరేడ్‌మెట్, నవంబర్ 20: మల్కాజిగిరి నియోజకవర్గంలో అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బోనగిరి సురేశ్‌యాదవ్ అన్నారు. సోమవారం నేరేడ్‌మెట్, వినాయకనగర్, గౌతంనగర్ డివిజన్‌లలో బీఆర్ఎస్ నేతలు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని, నియోజకరవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ కృషి చేశారని, కాలనీల సమగ్రాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. నియోజవర్గంలో అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేశారని అన్నారు. ఈనెల 30న ప్రతి ఒక్కరూ కారుగుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని తెలిపారు. పొరపాటున కాంగ్రెస్‌పార్టీకి ఓట్లు వేస్తే మనకు కష్టాలేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అల్వాల్ డివిజన్‌లో జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి సమస్యలపై వినతిపత్రం అందజేస్తున్న ఆటో మొబైల్, మెకానిక్స్ అసోసియేషన్ నేతలు



మల్కాజిగిరి డివిజన్‌లోని కృపానందం అపార్ట్‌మెంట్‌లోని మహిళలతో మర్రి మమతారెడ్డి

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

- ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి గెలిపించండి
- మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 20: మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం అల్వాల్, మల్కాజిగిరి సర్కిళ్ల పరిధిలో పార్టీ నేతలతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్కాజిగిరి నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాలు, కార్మిక సంఘాలు, విద్యార్థి నాయకులు, టీడీపీ, కాంగ్రెస్, బీజేపీ నుంచి నాయకులు బీఆర్ఎస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరారని అన్నారు. అందరి సమస్యలు పరిష్కరించడానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. మహిళా పొదుపు సంఘాలకు వడ్డీలేని రుణాలు అందజేస్తున్నామని అన్నారు. గతంలో మల్కాజిగిరి, అల్వాల్ మున్సిపాలిటీ లో కౌన్సిలర్లు, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్లు బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై వచ్చారని, వారిని సాదరంగా ఆహ్వానించామని అన్నారు. ప్రజలు అభివృద్ధిని కోరు కుంటున్నారని, వారికి ఉన్న రైల్వే గేట్ల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నామ ని అన్నారు. ఎన్నికల తర్వాత వాటికి ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి దాదాపు రెండు, మూడు నెలల్లో వాజ్‌పేయినగర్, బొల్లారం, గౌతంనగర్ రైల్వే లెవల్ క్రాసింగ్‌ల వద్ద ఆర్‌యూబీ, ఆర్‌ఓబీల నిర్మాణ పనులను చేపడుతామని అన్నారు. ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు అందచేయాలని అన్నారు. మల్కాజిగిరిలో గెలుపు తథ్యమని అన్నారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు నెలనెలా పెన్షన్‌లు అందజేస్తున్నామని అన్నారు. ప్రజలు అభివృద్ధి, సంక్షేమం, శాంతిభద్రతలు కోరుకుంటున్నారని, ఇవన్ని బీఆర్ఎస్‌తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్ సునీతారాముయాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, బద్దం పరశురాం రెడ్డి, సర్కిల్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, హుడా మాజీ డైరెక్టర్ వీరేశం యాదవ్, గౌలికర్ రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, మురుగేశ్, అమీనుద్దీన్, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.



వినాయక్‌నగర్ బస్తీలో ఇంటింటికి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మల్కాజిగిరి సర్కిల్‌లో మ్యానిఫెస్టోను అందజేసి కారు గుర్తుకు ఓటేయాలని కోరుతున్న హుడా మాజీ డైరెక్టర్ వీరేశం యాదవ్



అల్వాల్‌లో జరిగిన ఎక్స్ ఆర్మీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

## ఆశీర్వదించండి.. మల్కాజిగిరిని అభివృద్ధి చేస్తా..

మల్కాజిగిరి, నవంబర్ 20: ఈ ఎన్నికల్లో ఆశీర్వదించండి.. మల్కాజిగిరిని అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్‌లో తెలంగాణ రాష్ట్ర బాడీబిల్డింగ్, ఫిట్‌నెస్ అసోసియేషన్ చైర్మన్ చింతల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో గెలిచిన వారికి ఆయన బహుమతులు అందజేశారు. అనంతరం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశం కోసం సేవలు చేసిన ఆర్మీ కుటుంబ సభ్యుల సమస్యలు పరిష్కరిస్తామని, మసీదులలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాడి బిల్డింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోపాల కృష్ణనాయర్, ప్రధాన కార్యదర్శి జార్జి ఫ్రాన్సిస్, కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, అనిల్‌కిశోర్, శ్రీనివాస గౌడ్, జ్యోతిగౌడ్, పుదారి రాజేష్‌కన్న, నేమూరి శ్రీధర్‌గౌడ్, మోసిన్, తదితరులు పాల్గొన్నారు.



బాడీ బిల్డింగ్ విజేతలకు సర్టిఫికెట్ అందజేస్తున్న అభ్యర్థి రాజశేఖర్ రెడ్డి



అల్వాల్ సర్కిల్‌లోని మసీదులో గురువు నుంచి ఆశీర్వాదాలు పొందుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

## బీఆర్ఎస్ గెలుపు తథ్యం..

మల్కాజిగిరి, అల్వాల్, నవంబర్ 20: బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్, వెంకటాపురం డివిజన్‌లలో కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, మర్రి మమతారెడ్డిలు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. నీరు, విద్యుత్, సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలు ఇప్పటికే పరిష్కరించామని అన్నారు. అవసరాన్ని బట్టి మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. సంక్షేమ ఫలాలు అందరికి అందజేస్తామని అన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతల శ్రీనివాస్ రెడ్డి, అనిల్‌కిశోర్, సూర్యప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.



అల్వాల్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న మర్రి మమతారెడ్డి, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి



వెంకటాపురం డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సబితాకిశోర్